విజయవాడలో కార్మిక, రైతు మహాధర్నాకు కదిలిరండి

- సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్.నర్సింగరావు

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ : నవంబరు 27, 28 తేదీలలో విజయవాడలో కార్మిక, రైతు మహాధర్నాకు కదిలిరావాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్.నర్సింగరావు, ఎపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మర్రాపు. సూర్యనారాయణ పలు కార్మిక, రైతు సంఘాలు నాయుకులు పిలుపునిచ్చారు. శ్రీకాకుళం నగరంలో గల కామ్రేడ్. ఎస్ఆర్ దాసరి క్రాంతి భవన్ లో శనివారం అఖిలపక్ష కార్మిక, రైతు సంఘాలు సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక, ఉద్యోగ, రైతు సంఘాల పిలుపు మేరకు విజయవాడలో 27, 28 తేదీల్లో జరిగే కార్మిక, రైతు మహాధర్నాకు వేలాదిగా కదిలిరావాలని కోరారు. కార్మికులకు, రైతులకు, ప్రజలకు, దేశానికి వ్యతిరేకమైన వినాశకర కార్పొరేట్ అనుకూల విధానాలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దూకుడుగా అమలు చేస్తోందని,ఇటువంటి ప్రభుత్వాన్ని అధికారం నుండి దింపటమే మార్గమని అన్నారు. కొత్తగా కేంద్రంలో, రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చే ప్రభుత్వాలు ఈ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను అమలు చేయడానికి భయపడే స్థాయిలో కార్మిక, రైతు ఐక్య పోరాటాలు పెరగాలని అన్నారు. పోరాటాలకు తలొగ్గి రైతు వ్యతిరేక చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దు చేసిందని, ఆ సందర్భంలో కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తామని, విద్యుత్ ప్రైవేటీకరణ బిల్లును వెనక్కి తీసుకుంటామని చేసిన వాగ్దానాలను నెరవేర్చలేదని తెలిపారు. పెరుగుతున్న నిరుద్యోగం, ఉద్యోగాలు కోల్పోవటం, అధిక ధరల సమస్యలను కార్మికులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.మోహనరావు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గంగరాపు.సింహాచలం, సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సి.హెచ్.అమ్మన్నాయుడు, పి.తేజేశ్వరరావు, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి, అనపాన షణ్ముఖ రావు, జిల్లా గౌరవ సలహాదారు చిక్కాల.గోవిందరావు, కిసాన్ కాంగ్రెస్ సెల్ జిల్లా అధ్యక్షులు సనపల.అన్నాజీరావు, కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు వెలమల.రమణ, కిసాన్ మహాసభ నాయుకులు మద్దెల.హరనాథ్, వంకల.అప్పయ్య, ఎమ్.రామారావు ఎఐకెఎమ్ఎస్ నాయుకులు సురేష్, కుమార్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి.వి.రామకృష్ణ, వివిధ సంఘాలు నాయుకులు కె.సూరయ్య, బి.వాసుదేవరావు, బి.చిన్నారావు, ఆర్.ప్రకాష్, నారాయణపురం భూపోరాట కమిటీ నాయుకులు టి.నందోడు, సీతారాం, పి.కైలాస్ తదితరులు పాల్గొన్నారు.

పొదుపు సొమ్ము రూ.4 లక్షల స్వాహా..?

విశాలాంధ్ర-పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ 7వ వార్డు చినబాడాం గ్రామానికి చెందిన శ్రీఅష్టలక్ష్మీ మహిళా సంఘంకు సంబంధించి 4 లక్షల రూపాయలు స్వాహా జరిగినట్లు సభ్యులు కలేపల్లి రాణి, వర్రి రమణమ్మలు ఆరోపించారు. ఈమేరకు శనివారం మున్సిపల్ కార్యాలయంలో గ్రీవెన్స్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గ్రూప్‌లో 15 మంది సభ్యులే ఉన్నామని, అందరి కలిసి 11వ తేదీ జనవరి 2021లో పది లక్షల రూపాయలు డ్వాక్రా గ్రూప్ రుణంను ఇండియన్ బ్యాంక్‌లో తీసుకున్నామని, ప్రతి నెల రుణం చెల్లించడంతోపాటు కొంత నగదును పొదుపులో జమ చేస్తూ వచ్చామని, తమ పొదుపు ఖాతాలో సుమారు 4 లక్షల రూపాయలు జమ అయిందని తెలిపారు. అయితే గ్రూప్ సభ్యులకు తెలియకుండా సంఘంలోని కొంతమంది సభ్యులు ఆర్.పి గార పద్మావతితో కలిసి పొదుపు ఖాతాలో ఉన్న సొమ్మును సభ్యులకు తెలియకుండా విత్‌డ్రా చేసినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఆ నగదును వారి సొంత ఖర్చులకు ఉపయోగించుకున్నారని, ఈ విషయం తెలిసిన గ్రూప్ సభ్యులు వారిని నిలదీయగా సభ్యుల్లో ఒకరైన మామిడి అరుణకు సంబంధించి ఆధార్ నెంబరు బ్యాంక్ ఖాతాకు లింక్ అవ్వడంతో పొదుపు సొమ్మును అరుణ ఖాతాలో జమ చేసి దానిని ఆర్.పి మరియు కొందరు సభ్యులు తీసుకొని సొంత ఖర్చులకు వినియోగించుకున్నారని తెలిపారు. ఈ విషయమై మున్సిపల్ అధికారులు స్పందించి విచారించి గ్రూప్ సభ్యులకు న్యాయం చేయాలని కోరారు. ఇలాంటి సంఘటనలు మరో గ్రూపునకు జరగకుండా ఆర్.పి పద్మావతిపై చర్యలు తీసుకోవాలని అన్నారు.

జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు బొరివంక విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర-కవిటి : మండలంలోని బొరివంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి బల్ల సందీప్ అండర్ 14 వాలీబాల్ విభాగంలో జాతీయస్థాయిలో ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు సనపల రామకృష్ణ తెలిపారు.ఇటీవల అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులో జరిగిన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొని మూడవ స్థానం పొంది జాతీయస్థాయి కి ఎంపికైనట్లు తెలిపారు.విద్యార్థి జాతీయస్థాయిలో ఎంపిక పట్ల స్థానిక సర్పంచ్ బెందాలం శ్రీరామ్ ప్రసాద్,ఎంపీటీసీ దుద్ది సతీష్, ప్రధానోపాధ్యాయుడు సనపల రామకృష్ణ, వ్యాయామ ఉపాధ్యాయుని వి.జగదీశ్వరి, ఉపాధ్యాయ సిబ్బంది, పేరెంట్స్ కమిటీ సభ్యులు, గ్రామస్తులు విద్యార్థికి అభినందించారు.

రౌతుపురం అగ్నిప్రమాద బాధితులను పరామర్శ

తక్షణ సాయం అందజేత

విశాలాంధ్ర-పాతపట్నం: మండలం రౌతుపురం గ్రామంలో గిరిజన కాలనీకి చెందిన పాసి నూకయ్య ఇల్లు అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఆయన నివాసం పూర్తిగా దగ్ధమైంది. విషయం తెలుసుకున్న సిరిపురం తేజేశ్వర రావు శనివారం ఘటన స్థలానికి చేరుకుని బాధితులను పరామర్శించారు. తక్షణ సాయం కింద బియ్యం, నిత్యావసర వస్తువులు అందించారు. ఈ సందర్భంగా బాధితులతో మాట్లాడి ప్రమాదం జరిగిన తీరు తెలుసుకున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే తాము ఒడిశాలోని పర్లాకిమిడి అగ్నిమాపక కేంద్రానికి సమాచారమిచ్చామని.. అయితే తాము రాలేమంటూ వారు సమాధానమిచ్చారని స్థానికులు సిరిపురం తేజేశ్వరరావుతో చెప్పారు. ఇంట్లోని విలువైన వస్తువులు, రూ.50 వేల నగదు, బంగారం, బట్టలు అగ్నికి ఆహుతైందని బాధితులు వాపోయారు. ఈ సందర్భంగా సిరిపురం తేజేశ్వరరావు మాట్లాడుతూ పాతపట్నం నియోజకవర్గంలో దీర్ఘకాలికంగా అనేక సమస్యలున్నాయని, వాటిల్లో అగ్నిమాపక కేంద్రం ఒకటని పేర్కొన్నారు. అగ్నిమాపక కేంద్రం సాధన కోసం తనవంతుగా పోరాడుతానని పేర్కొన్నారు.

పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని ప్రతిభ

జాతీయ పోటీల్లో బంగారు పతకం

విశాలాంధ్ర-పలాస : గోవాలో జరిగిన జాతీయ క్రీడల్లో పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం బి.ఎ చదువుతున్న ముగడ శిరీషా 4-400 రిలే పరుగుపందెంలో బంగారు పతకం సాధించిందని, కళాశాల ప్రిన్సిపాల్ టి.గోవిందమ్మ తెలిపారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ డిగ్రీ కళాశాల స్థాపించి మూడేళ్లల్లో జాతీయ స్థాయిలో తమ కళాశాలకు చెందిన విద్యార్థిని శిరీషా బంగారు పతకం సాధించడం గర్వకారణంగా ఉందని అన్నారు. శిరీషాను పి.డి డాక్టర్ మధు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు అభినందించారు.

స్టూడెంట్ ఐకాన్ అఫ్ ది ఇయర్ 2023 శ్రేయ మిశ్రా

విశాలాంధ్ర-పాతపట్నం: జర్నలిస్ట్ కాలనీకి చెందిన శ్రేయ మిశ్రాను స్టూడెంట్ ఐకాన్ ఆఫ్ ది ఇయర్- 2023 బిరుదుతో సత్కరించారు. శనివారం విజయనగరం జిల్లా కలెక్టర్ వారి కార్యాలయ ప్రాంగణంలోని ఆడిటోరియంలో మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథి జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి శ్రేయను సన్మానించారు. బాలల హక్కులను కాపాడుతూ వారికి అన్ని రంగాలలో తర్ఫీదునిచ్చి ప్రోత్సహించే దిశగా అందరూ కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ డాక్టర్ కేసలి అప్పారావు, సి .డబ్ల్యు. సి చైర్ పర్సన్ హిమబిందు, బెజ్జి పురం యూత్ క్లబ్ ప్రోగ్రాం డైరెక్టర్ ఎం. ప్రసాదరావులు పాల్గొన్నారు .ఈ కార్యక్రమం జిల్లా మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ బి. శాంతకుమారి అధ్యక్షతన జరిగింది.

పంచాయతీరాజ్ నిధులతో రోడ్డు పనులు

విశాలాంధ్ర-జలుమూరు : మండలం తిలారు రైల్వే స్టేషన్ నుండి తిలారు జంక్షన్ వరకు పంచాయతీరాజ్ నిధులు రూ.25 లక్షలతో నిర్మించనున్న రోడ్డు పనులకు భూమి పూజ చేసి పనులను మాజీ డిప్యూటీ సీఎం, జిల్లా పార్టీ అధ్యక్షులు నరసన్నపేట సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణ దాస్ శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బెస్ట్ ఎంటర్‌ప్రెన్యూర్‌గా దానేటి రాధారాణికి అవార్డు

విశాలాంధ్ర-శ్రీకాకుళం: నగరం లోని ట్వింకిల్ కిడ్స్ స్కూల్ అధినేత్రి దానేటి రాధారాణికి కాన్ఫెడరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంటర్ పర్నర్స్ (సీఓడబ్ల్యుఇ) విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబర్చి నందుకు ది బెస్ట్ ఎంటర్ పర్నర్స్‌గా అవార్డు అందుకున్నారు. ఆంధ్ర ప్రదేశ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ అవార్డు ను ప్రదానం చేశారు. శుక్రవారం విజయవాడలోని ఒక హోటల్ లో జరిగిన కార్యక్రమంలో అవార్డు అందించి సత్కరించారు. శ్రీకాకుళం జిల్లా నుంచి ఈ అవార్డుకు ఎంపిక పట్ల పలువురు రాధారాణికి శుభాకాంక్షలు తెలిపి, హర్షం వ్యక్తం చేశారు.

డాక్టర్ కనుగుల మృతి

విశాలాంధ్ర.కొత్తూరు : మండలం పొరాపురం గ్రామానికి చెందిన డాక్టర్ కనుగుల వెంకట రావు 75 శుక్రవారం మృతి చెందారు. ఈయన వైద్య ఆరోగ్య శాఖలో పనిచేసి ఉద్యోగ విరమణ చేశాక ప్రైవేట్ వైద్యునిగా ఈప్రాంత ప్రజలకు తమ సేవలు అందజేశారు. ప్రస్తుత తరం కాక ఒక దశాబ్దకాలం వెనుకకు వెళ్తే.అప్పటి తరానికి పాలకుండ డివిజన్‌లో డాక్టర్ కనుగుల అంటే, తెలియనివారు లేరంటే అతశయోక్తికాదు పేదలకు వైద్యసేవలు అందించడంలో మంచి పేరు తెచ్చుకున్నారు. డాక్టర్ కనుగులకు భార్య, కుమారులు, కుమార్తెలున్నారు. ఆయన మృతిపట్ల పలువురు తమ సంతాపాన్ని వ్యక్తం చేసారు.

22న అప్రంటీస్ షిప్, జాబ్‌మేళా

విశాలాంధ్ర-కాశీబుగ్గ : ఎచ్చెర్ల ప్రభుత్వ ఐటిఐలో ఈ నెల 22వ తేదీన ఉదయం 10గంటలకు అప్రంటీస్ షిప్ మరియు జాబ్ మేళా నిర్వహించబడుతుందని పలాస డా.కణితీస్ ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ పైల జవహర్ శనివారం ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన మేధా, సెర్వో, డ్రెవ్స్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీల్లో పని చేసేందుకు ఎలక్ట్రిషియన్, ఫిట్టర్ మరియు ఎలక్ట్రానిక్స్ మెకానిక్ ట్రేడ్స్‌లో ఉత్తీర్ణులైన అభ్యర్థులను ఎంపిక చేస్తారని తెలిపారు. ఆ కంపెనీల్లో 120 ఫిట్టర్స్, 120 ఎలక్ట్రిషియన్స్, 50 ఎలక్ట్రానిక్ మెకానిక్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఆసక్తి గల అభ్యర్థులు జాబ్ మేళాకు హాజరవ్వాలని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు నెల స్టైఫండ్ (జీతం) 14,215 రూపాయలతో పాటు ఇఎస్ఐ మరియు ఓటిలు ఇస్తారని తెలిపారు. 25 సంవత్సరాలోపు గల హాజరయ్యే అభ్యర్థులు తమ ఒరిజనల్ సర్టిఫికెట్లుతో పాటు జిరాయిక్స్ కాఫీలు, పాస్‌ఫోటోలతో హాజరు కావాలని తెలిపారు.

రహదారులా... నరక కూపాలా...?

- అధ్వానంగా నియోజకవర్గ రహదారులు
- టిడిపి, జనసేన పార్టీల ఆధ్వర్యంలో రోడ్ల దుస్థితిపై నిరసన
- ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్, జనసేన పార్టీ సమన్వయకర్త దాసరి రాజు

విశాలాంధ్ర-కవిటి : రహదారుల నరక కూపాలని ఇచ్ఛాపురం శాసనసభ్యులు డాక్టర్ బెందాలం అశోక్, జనసేన పార్టీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త దాసరి రాజు అధికార పార్టీపై మండిపడ్డారు. ఈ సందర్భంగా శనివారం అధ్వానంగా ఉన్న కమలాయిపుట్టుగ రోడ్డు దుస్థితిపై టీడీపీ, జనసేన ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. కమలాయిపుట్టుగ, రాజపురం గ్రామాల మధ్య రోడ్డు దుస్థితిపై టిడిపి, జనసేన నాయకులు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్, దాసరి రాజు మాట్లాడుతూ వైసీపీ పాలనలో రోడ్ల దుస్థితి అధ్వానంగా మారిందని సంక్షేమ అటకెక్కిందని, మౌలిక వసతులు కల్పన అదోగతి పట్టిందని అన్నారు. ఒక్క అవకాశం అంటూ అధికారంలోకి వచ్చిన వైసిపి పార్టీ ప్రజలకు నిలువునా మోసం చేస్తుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన పార్టీ నాయకులు బెందాలం రమేష్, ఎస్ వి రమణ, కొర్రాయి వాసు యాదవ్, మణి చంద్రప్రకాష్, బెందాలం తిరుమలరావు,బాసుదేవ్ రౌలో, భీమా రౌలో, చిన్నబాబు, పి సంతోష్, సదానంద రౌలో, బాసు ప్రధాన్, లక్ష్మి, జనసేన పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ తిప్పన దుర్యోధన రెడ్డి, రాష్ట్ర మత్స్యకార కార్యదర్శి నాగుల హరి బెహర, దుర్గాసి నీలవేణి, రోకళ్ల భాస్కరరావు, పైల శంకర్ లండ శంకర్, ఆబోతు చిరంజీవిలు, పంది జానీ, ఎదురు వాసు తదితరులు పాల్గొన్నారు.

వెలుగు సీఎఫ్ చేసిన అవినీతి ఎన్ని లక్షలు?

- మూడేళ్ళుగా అక్రమాలు చేస్తున్నా పట్టించుకోని అధికారులు
- అధికారులు మౌనం వెనుక ఆంతర్యమేమిటో

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : మండలంలోని నౌపడ పంచాయితీ పాలనాయుడుపేట గ్రామైక్య సంఘ సిఎఫ్. పరపటి సుమలత గ్రామైక్య సంఘంలోని గ్రూపుల్లో నుండి ఎన్ని లక్షల రుపాయిల అవినీతికి పాల్పడిందో అన్న నిగ్గు తేల్చవలసిన అధికారులు, మౌనం వహించడం వెనక ఆంతర్యమేమిటో తెలియటం లేదు. గ్రామైక్య సంఘంలో 16 మహిళ సంఘాలు ఉండగా, వాటిలో కొన్నిగ్రూపుల్లో నుండి రూ.2.40 లక్షల రుపాయిలు సొంతానికి వాడుకున్నట్లు ప్రాథమికంగా అంచనాకి వచ్చారు. మిగతా గ్రూపల్లో ఎంత మేర నిధులు దుర్వినియోగానికి పాల్పడిందో అన్న విషయం తేల్చాల్సిన వెలుగు అధికారులు, మొద్దు నిద్ర వహించడం పట్ల పలు విమర్శలు వినిపిస్తున్నాయి. గత మూడేళ్ళుగా సిఎస్ సుమలత అవకతవలు చేస్తున్నా, ఇంత వరకు వెలుగు అధికారులు ఎందుకు గుర్తించలేదని మహిళ సంఘాల సభ్యులు ప్రశ్నిస్తున్నారు. గ్రామైక్య సంఘాల నిర్వహణపై పర్యవేక్షించవలసిన సంబంధిత కస్టర్ సి.సి, వెలుగు ఏపియంలు స్పందనలో పిర్యాదు చేసేంత వరకు పట్టించుకోకపోవడంపై అనేక అనుమా మానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రతి నెలా మండల స్థాయిలో జరిగే సమావేశాలకు సి.ఎస్ సుమలత దుమ్మా కొడుతున్నా, ఆమెపై ఇంతవరకు ఎటువంటి క్రమశిక్షణ చర్యలు తీసుకోవడంలో వెలుగు అధికారులు ఎందుకు వెనుకడుగు వేశారో తెల్సాల్సి ఉంది. సిఎఫ్ సుమలత చేసిన అవినీతి ప్రాథమికంగా, రూ.2.10 లక్షలు అని చెబుతున్నా, పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తే రూ.10 లక్షల వరకు ఉంటుందని మహిళ సంఘ సభ్యులు చెబుతున్నారు. ఇంత అవినీతి జరిగినా ఇప్పటికి సిఎస్ సుమలత లోన్ లెడ్జర్, క్యాష్ రశీదు పుస్తకాలు మండల వెలుగు కార్యాలయానికి ఇవ్వకపోయినా, ఇంతవరకు ఆమెపై వెలుగు అధికారులు ఎటువంటి చర్యలు చర్యలు తీసుకోకపోవడంపై ఇదికారులు తీరుపై అనుమా నాలు వ్యక్తమవుతున్నాయని మహిళ సంఘాల సభ్యులు ఆరోపిస్తున్నారు. ప్రతి ఏటా మండల వెలుగు కార్యాలయంలో, గ్రామైక్య సంఘాల నిధుల వినియోగంపై ఆడిట్ నిర్వహిస్తున్నా, పాలనాయుడుపేట సిఎఫ్ సుమ లత. అక్రమాలు గుర్తించలేదా, లేదా తెలిసే మౌనం వహించారని మహిళ సుమాల సభ్యులు ప్రశ్నిస్తున్నారు. వెంటనే కలెక్టర్ స్పందించి పాలనాయుడుపేట గ్రామైక్య సంఘంలో సిఎస్ సుమలత ఎన్ని లక్షల అవినీతికి పాల్పడిందో, నిగ్గుతెల్చాలని మహిళ సంఘాల సభ్యులు కోరుతున్నారు.

అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణానికి జడ్పిటిసి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మండలం జడ్పిటిసి సభ్యులు పాల వసంత రెడ్డి రాయవలసలో నిర్మాణం జరుగుతున్న అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి 50వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. అలాగే అయ్యప్ప స్వామి ఆలయానికి స్లాబ్ ముహూర్తానికి జడ్పిటిసి పాలవసంత రెడ్డి పూజలు నిర్వహించి, స్లాబ్ పనులను ప్రారంభించారు. ఆయనతోపాటు వైకాపా నాయకులు, అయ్యప్ప స్వామి భక్తులు ఉన్నారు.

మా రైతులకు న్యాయం జరిపించండి

విశాలాంధ్ర-మెళియాపుట్టి: మా పూర్వికుల నుండి వ్యవసాయంపైనే ఆధారపడి భూములు సాగుచేస్తున్న నిరుపేద కుటుంబలకి చెందిన మా మురికింటిభద్ర గ్రామ రైతుల యావన్మంది తహసిల్దార్ సరోజినీకి కలిసి తమ రైతులకు న్యాయం చేయాలని కోరుతూ విజ్ఞాపన పత్రాన్ని అందించారు. దీనికి సంబంధించిన వివరాల్లోకి వెళితే సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి లండ వెంకట్రావు నేతృత్వంలో మండలంలోని మురికింటిభద్ర గ్రామానికి చెందిన పలువురు రైతులు దీర్ఘకాలికంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలలో ప్రధానంగా పూర్వకాలం నుండి ప్రతి ఒక్కరు వ్యవసాయం పైన ఆధారపడి జీవిస్తున్నామని అయితే ఇక్కడ 2012వ సంవత్సరంలో ఫీల్డ్ టు ఫీల్డ్ సర్వే జరిగిందని, ఆ సర్వేలో అప్పటికి వారు సాగు చేస్తున్న ప్రాప్తికి ఆయా రైతు పేరులు నమోదు చేయబడ్డాయే తప్ప ఇప్పటికి చాలామందికి 1బి, అడంగల్లు కాపిలు రావడం లేదని దీనివల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, వారు తహసిల్దార్ కు విన్నవిస్తూనే ఇప్పటికైనా జగనన్న భూహక్కు - భూరక్ష సర్వే ప్రక్రియకు సంబంధించి మా రైతుల పేర్లు రికార్డులలో నమోదు చేయించి ఫీల్డ్ సర్వే చేపించి 1బి, అడంగల్ కాపీలు మారైతుల పేర్లుతో వచ్చేలా చేయ్యాలని వారు తహసిల్దార్ కు విన్నవించారు. తహసిల్దార్ కు కలిసిన వారిలో లండ వెంకట్రావు తోపాటు లోడగల శ్రీనివాసరావు, గనియ తిరుపతిరావు, బి. బైరాగి, బి. శ్రీరాములు, బి. శ్రీనివాసరావు, జి ప్రసాదరావు, సిహెచ్ శేఖర్ పలువురు రైతులు తదితరులు ఉన్నారు.

క్షేత్రస్థాయిలో లక్ష్యాల మేరకు పనులు కల్పించాల్సిందే

డ్వామా పీడీ జీవి చిట్టి రాజు

విశాలాంధ్ర-శ్రీకాకుళం: జిల్లాలోని అన్ని మండలాల్లోనూ క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభించడం ద్వారా కూలీలకు నిర్దేశించిన లక్ష్యాల మేరకు పని దినాలు కల్పించాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ జివి చిట్టి రాజు సిబ్బందిని ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ ఆవరణలోనే వెలుగు కార్యాలయం సమావేశ మందిరంలో ఏపీవోలు, ఈసీలు, ఏపీడీలు మరియు కార్యాలయ సిబ్బందితో ఉపాధి హామీ పథకం పనుల ప్రగతి మరియు లక్ష్యాలను అధిగమించడంపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు డైరెక్టర్ జీవి చిట్టి రాజు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతిరోజు 2000 మంది కూలీలకు ఉపాధిని కల్పించాలని స్పష్టంగా మండల స్థాయి సిబ్బందికి ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఎటువంటి ప్రగతి కనిపించలేదని అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు నిర్దేశించిన లక్ష్యాల మేరకు వేతనదారులకు ఉపాధిని కల్పించినట్లయితే కఠినమైన చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించి ఆ మేరకు ఏపీవోలు, ఈసీలు, టెక్నికల్ అసిస్టెంట్లు తమ టూర్ డైరీని జిల్లా కార్యాలయానికి సమర్పించాలని ఆదేశించారు. 100 రోజుల పని దినాల కల్పనపై ప్రత్యేక దృష్టిని సారించాలని అన్నారు. వేతనదారులకు గరిష్ట వేతనం అందేలా క్షేత్రస్థాయిలో పనులు చేయించాల్సిన బాధ్యత సిబ్బందిదేనని పేర్కొన్నారు. ఎన్ ఎం ఎం ఎస్ యాప్ ద్వారా మాత్రమే మాస్టర్ సీట్లను అప్లోడ్ చేసి పంపించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాలకు చెందిన వారికి అత్యధికంగా పనులు కల్పించాలని సూచించారు. ప్లాంటేషన్ పనులు పట్ల ప్రత్యేక దృష్టిని సారించాలని, గ్రామస్థాయిలో వ్యక్తిగత పండ్లతోటల పెంపకానికి రైతులకు ప్రోత్సహించాలన్నారు. అదే సమయంలో నాటిన ప్రతి మొక్క క్షేత్రస్థాయిలో కనిపించాలని లేనట్లయితే రికవరీ చేస్తామన్నారు. వివిధ సాంకేతిక కారణాలు వలన వేతనదారుల ఎకౌంట్లో పడకుండా ఉన్న బకాయి వేతనాలను తక్షణం వారి ఎకౌంట్లో పడేవిధంగా సమస్యలను పరిష్కరించాలని స్పష్టం చేశారు. మండలాల్లో చేపట్టిన ఉపాధి హామీ పథకం అభివృద్ధి పనులకు సంబంధించి సక్సెస్ స్టోరీలను ఎప్పటికప్పుడు కార్యాలయానికి పంపించాలని కోరారు. ప్రధానంగా రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు పనులను తక్షణమే క్షేత్రస్థాయిలో పూర్తి చేయాలని, అదే సమయంలో అవసరమైన ప్రాంతాలను గుర్తించి ఎస్టిమేషన్లు వేయాలని అన్న పీడీ ఈ నిర్మాణాలు చేపట్టడం వలన నీరు భూమిలోకి ఇంకి భూగర్భ జలాలు గణనీయంగా పెరుగుతాయన్నారు. సామాజిక తనిఖీ రికవరీ ల బాధ్యత ఏపీవోలదేనని, 100శాతం బకాయి వసూళ్లు నవంబర్ 30వ తేదీ లోపు జరగాలన్నారు. లేనట్లయితే వేతనాల్లో కోతలు విధిస్తామన్నారు. ఈ అంశంపై మండల స్థాయిలో సీరియస్ గా దృష్టి సారించాలని లక్ష్యాలను నిర్దేశించారు. జిల్లా హార్టికల్చర్ అధికారి ఆర్ జి వి ప్రసాద్ మాట్లాడుతూ పామాయిల్ సాగు జిల్లాలో తక్కువగా ఉందని ఉపాధి హామీ పథకం ద్వారా చిన్న మరియు సన్న కారు రైతులను పామాయిల్ సాగుకు ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. నాలుగు సంవత్సరాలు పాటు ఈ మొక్కలు నిర్వహణ వ్యయాన్ని ఉచితంగా అందిస్తారని, ఐదవ ఏట పంట దిగుబడి కి వస్తుందన్నారు. డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను సబ్సిడీలతో రైతులకు అందిస్తామని అన్న ఆయన పామాయిల్ సాగువలన లాభాలు అధికంగా ఉంటాయన్నారు. దేశంలో వంటనూనె కొరత ఉన్నందున ఆయిల్ ఫామ్ సాగు ద్వారా దానిని అధిగమించవచ్చునని అన్నారు. ఈ సమావేశంలో విజిలెన్స్ అధికారి బి లవరాజు, ఏపీడీలు పి రాధ, మురళీకృష్ణ, శైలజ, హెచ్ ఆర్ మేనేజర్ శ్రావణ్ కుమార్, డిబిటి మేనేజర్ విజయ వాణి, అన్ని మండలాల ఏపీవోలు, ఈసీలు, అధికారులు, సిబ్బంది ఈ సమావేశంలో పాల్గొన్నారు.

రోడ్లు దుస్థితిపై టీడీపీ, జనసేనల నిరసనలు

విశాలాంధ్ర-కొత్తూరు : తమ తమ పార్టీల అధిష్టానం పిలుపుమేరకు స్థానిక ఇరు పార్టీల నాయకులు శనివారం మండలం హద్దుబంగి కొత్తూరు ఆర్ అండ్ బి రోడ్ నివగాం వద్ద భారీ గోతిలుగా వద్ద రోడ్ల అధ్వాన్న స్థితిపై నిరసనలు వ్యక్తం చేశారు. ఒక ప్రాంత అభివృద్ధికి ముఖ్యమైనవి రహదారులు అలాంటి రహదారులు ఎక్కడ చూసినా గోతులుగా దర్శనం ఇస్తున్నాయి మా పాలనలో అంతా అభివృద్ధి అని గొప్పలు చెప్పున్న వైసీపీ ప్రభుత్వానికి, ఆ పార్టీ నేతలకు రాష్ట్రవ్యాప్తంగా రోడ్లపైగల రోడ్లు కనబడవా అని ఈసందర్భంగా మాట్లాడిన పాతపట్నం నియోజకవర్గ ఇన్‌ఛార్జి గేదెల చైతన్య అన్నారు. గ్రామీణ రోడ్లు అలాగే ఉన్నాయన్నారు. ఈ గోతులవల్ల ద్విచక్ర వాహన దారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఆటోలు బోల్తా పడుతున్నాయి ప్రయాణికులు గాయాలపాలవుతున్నారు. అని ఈ నిరసనలో పాల్గొన్న టిడిపి మండల కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాత్రుకొండ మోహన్‌రావు, జి.కమలాకర్‌లు విమర్శించారు. ఈనిరసనలో టీడీపీ, జనసేన పార్టీల నాయకులు తమ తమ పార్టీల కండువాలు వేసుకొని పాల్గొన్నారు.

ఆమదాలవలస: నియోజకవర్గంలో రోడ్ల దుస్థితి పై టిడిపి జనసేన ఉమ్మడి కార్యా చరణలో భాగంగా నిరసన వ్యక్తం చేశారు. శ్రీకాకుళం ఆముదాలవలస ప్రధాన రహదారి చింతాడ వద్ద జనసేన తెలుగుదేశం పార్టీలు ఉమ్మడిగా "గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారేది" పేరుతో, పార్టీ శ్రేణులతో కలిసి శనివారం నిరసన కార్యక్రమం చేపట్టాయి. ఈ కార్య క్రమానికి తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ జనసేన పార్టీ నియోజ కవర్గ ఇన్చార్జి పేడాడ రామ్మోహన్‌రావు ప్రాతినిధ్యం వహించారు. ఈ సంద ర్భంగా పేడాడ రామ్మోహన్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని, ఆముదాలవలస లో రహదారులు మృత్యుద్వారాలను తలపిస్తున్నా యని, నిత్యం వేలాదిగా రాకపోకలు సాగించే ఆముదాలవలస శ్రీకాకుళం ప్రధాన రహదారి గత ప్రభుత్వ హయాంలో నిధులు మంజూరు కాబడిన నేటికీ పనులు జరగకపోవడం ఈ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని అన్నారు. స్థానికంగా సభాపతి సీతారాం సొంత నియోజకవర్గంలో ప్రజా సమస్యలను గాలికి వది లేసి కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని సాధించేందుకు తెలుగుదేశం జనసేన పార్టీలో సంయుక్తంగా పోరాడి వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. అనంతరం కూన రవికుమార్ మాట్లా డుతూ రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పవన్ కళ్యాణ్ ఉమ్మడిగా ఎన్నికలకు సిద్ధమవడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్ జనసేన సీనియర్ నాయకులు పాత్రుని పాపారావు, మండల అధ్యక్షులు కొత్తకోట నాగేంద్ర, పైడి మురళీమోహన్, ఎలకల రమణ, ఎంపీటీసీ అంపిలి విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

జలుమూరు: తెలుగుదేశం పార్టీ -జనసేన పార్టీ ఉమ్మడి సారధ్యంలో గుంతల ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా జలుమూరు నుండి వెంకటాపురం -వెంకటాపురం టూ రామచంద్రపురం టూ బూడితి రోడ్డులో గుంతలతో ప్రజలకు, వాహనదారులకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యలను ఖండిస్తూ పార్టీ జెండాలు పట్టుకొని మాజీ ఎమ్మెల్యే, నరసన్నపేట ఇన్‌ఛార్జి బగ్గు రమణమూర్తి అధ్యక్షతన టీడీపీ మండల నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రమణమూర్తి మాట్లాడుతూ గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం హయాంలో ప్రజలు ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని గ్రామీణ అభివృద్ధి ధేయంగా ఎంఆర్ఆర్ నిధులు 05-12-2018 తేదీ సుమారు రూ.1.70(కోటి డబ్బయ్ లక్షలు) నిధులు కేటాయించి పనులు ప్రారంభించి 75శాతంపనులు పూర్తి చేశామన్నారు. వైస్సార్సీపీ ప్రభుత్వం వచ్చి నాలుగున్నర ఏళ్ళు గడిచిన నేటికీ రోడ్డు పూర్తవ్వకపోవడం దౌర్భాగ్యం అన్నారు. టీడీపీ-జనసేన కూటమిలో భాగంగా తిలారు రైల్వేస్టేషన్‌కు వెళ్లే రోడ్డు మార్గం నాలుగు సంవత్సరాలుగా పూర్తిగా గుంతలు మాయంగా ఉండటం గమనించి నిరసనకు కార్యక్రమం పెట్టిన సందర్భంగా వైస్సార్సీపీ నాయకులు ప్రభుత్వ పెద్దలు రోడ్డు పనులు ఈరోజు ప్రారంభించడం విడ్డురంగా ఉందని, ఏదిఏమైనా నియోజకవర్గంలో గుంతలమయంగా ఉన్న రోడ్డు పనులు ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఇప్పటికైనా కళ్ళు తెరిచి పనులు పూర్తి చేస్తే సంతోషం అని అన్నారు. అలాగే వెంకటాపురం -బూడితి రోడ్డు పనులు ప్రారంభించి రోడ్డు నిర్మాణం చెప్పటి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ మీడియా ముఖంగా రమణమూర్తి, నసేన నాయకులు బలగ ప్రవీణ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు వెలమల రాజేంద్ర నాయుడు, ప్రధాన కార్యదర్శి బగ్గు గోవింద రావు, సీనియర్ నాయకులు బైరి భాస్కర్‌రావు, శిమ్మ చంద్రశేఖర్, అదపా చంద్రశేఖర్, కింజరాపు సత్యనారాయణ, దుంగ స్వామి బాబు, సురవరపు తిరుపతి రావు, మునుకోటి దామోదర్, గురుబిల్లి ఝాన్సీ, తెలుగు యువత సభ్యులు మెండ శ్రీను, గుండ రామకృష్ణ, జనసేన నాయకులు-నందుపిల్లి దండాసి, వరహి వరలక్ష్మి, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు దుస్థితిపై టీడీపీ నిరసన

విశాలాంధ్ర-పలాస : పలాస నియోజకవర్గంను అభివృద్ధి చేస్తున్నానని గొప్పలు చెప్పుకుంటున్న రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుకు గోతుల పడ్డ రహదారులు కనిపించడం లేదా అని తెలుగుదేశం నాయకులు పీరుకట్ల విఠల్, దువ్వాడ సంతోష్, దుర్గారావులు అన్నారు. శనివారం పలాస మండలం మొదుగులపుట్టి వద్ద గోతులు ఏర్పడిన రహదారిపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో కాలంగా గోతులుగా మారిన రహదారి గోతులను పూడ్చలేని ప్రభుత్వం రాష్ట్రంలో ఉందని అన్నారు. మంచినీళ్లపేట నుంచి టెక్కలిపట్నం ఆల్ఆంధ్రా రోడ్డుపై ఏర్పడిన గోతులు, చెరువును తలపించేలా ఉన్నా పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. రాష్ట్రంలో అన్ని రోడ్ల పరిస్థితి ఇలాగే ఉందని, వైసీపీ ప్రభుత్వం రోడ్లు కూడా వేయలేని స్థితి ఉందని విమర్శించారు. తెలుగుదేశం పాలనలో ప్రతి మారుమూల గ్రామానికి రోడ్లు వేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుందని, వైసీపీ పాలనలో ఆరాచకాలు పెరిగిపోయాయని, ఆ ప్రభుత్వాన్ని ప్రజలు గద్దె దింపడం ఖాయమన్నారు. కార్యక్రమంలో బొగాన దశరధ, షన్ముఖరావు, వంకల కూర్మారావు, నర్సింహమూర్తి, కుమార్‌రాజు, విష్ణుచౌదరి, మాధవయ్య, జానికిరావు, గోపాల్, దిలీప్‌పాత్రో, సందీప్, ధర్మారావు, కిరణ్‌లు పాల్గొన్నారు.

మందస : రాష్ట్ర టీడీపీ పిలుపు మేరకు శనివారం మందస మండలం మధనాపురం, పెద్దకేసువురం, చిన్నకేసువురం, సువర్ణపురం, సరియాపల్లి, అల్లిమేరక గ్రామాల్లో ఏర్పడిన రహదారుల గోతుల వద్ద శనివారం టీడీపీ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు భావన దుర్యోదన, జనసేన నాయకులు సంతోష్‌పండాలు మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా నల్లబొడ్లూరు గ్రామం వద్ద గల కొండను అక్రమంగా తవ్వుతూ కంకరను తరలించడంతో సువర్ణపురం రహదారి పూర్తిగా ధ్వంసమైందని, ప్రభుత్వం కనీసం స్పందించి మరమ్మతులు కూడా చేయడం లేదని, దీనివలన ప్రజలకు అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అన్నారు. గత తెలుగుదేశ పాలనలో మంజూరైన రోడ్లు మాత్రమే చేయగలిగారని, మిగిలిన రోడ్లును అసంపూర్తిగా వదిలేశారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు రట్టి లింగరాజు, లబ్బ రుద్రయ్య, బమ్మిడి కర్రెయ్య, ఎం.నవీన్‌కుమార్, మజ్జి భాస్కరరావు, అనిల్‌కుమార్, తిరుపతి గౌడ్, సీర్ల క్రిష్ణారావు, కె.వాసు, దాసరి శ్రీరాములు, బి.వెంకటరావు, కె.తులసిరావు, వాసుదేవరావు, ఎం.మోహన్, నీలకంఠం, కేశవరావు, చిరంజీవు, బి.భాస్కరరావు, జోగారావు, గోవిందరావు, తులసయ్య, పందిరి భాస్కరావు, శ్రీను, ఆడ్డి ఈశ్వరరావు, అందాల గిరి, బర్ల హరిక్రిష్ణ, తలగాన క్రిష్ణలు పాల్గొన్నారు.

మోసం చేయడానికే టిడిపి నాయకులు మళ్ళీ వస్తున్నారు : ఎంపీపీ

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ అనే పేరుతో తెలుగుదేశం నాయకులు ప్రజలను మోసం చేయడానికే మరొక్కసారి వస్తున్నారని స్థానిక మండల పరిషత్ అధ్యక్షులు రోణంకి ఉమామల్లేశ్వరరావు విమర్శించారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2014లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేక మేని మేనిఫ్యాక్టోను వెబ్సైట్ నుంచి తీసివేసిన చరిత్ర తెలుగుదేశం పార్టీదని, అలాంటిది ప్రస్తుతం ఆరు గ్యారెంటీలని ఎలా ప్రజల వద్దకు వెళతారని ఆయన ప్రశ్నించారు. ప్రస్తుతం మహాశక్తి అంటూ మహిళలను మోసం చేయడానికి వస్తున్నాడని మహిళల రుణాలన్నింటిని మాఫీ చేస్తామన్న చంద్రబాబు ఎలాంటి రుణమాఫీ చేయలేదని మహిళలను మోసం చేశాడని ఆయన పేర్కొన్నారు పుట్టిన ప్రతి బిడ్డకు 30వేలు ఇస్తారని ఎంతమందికి ఇచ్చారని, అలాగే గర్భిణీలకు 10వేలు ఇస్తామని కడుపులో ఉన్న బిడ్డలను కూడా మోసం చేసిన చరిత్ర మీ నాయకుడు చంద్రబాబు నాయుడు, అచ్చెన్నాయుడుదని పేర్కొన్నారు. సూపర్ సిక్స్ అని ప్రస్తుతం ప్రజల్లోకి వెళుతున్నారని 2014లో ఆరు ఉచిత సిలిండర్లు ఇస్తామని మోసం చేసిన ఘనత చంద్రబాబుదని ప్రస్తుతం మళ్ళీ ఉచితంగా సిలిండర్లు ఇస్తామని చెబుతున్నాడని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ గతంలో చేసిన వాగ్దానాలను నెరవేర్చకుండా మళ్లీ ప్రజల ముందుకు రావడం సమంజసమేనా అని ప్రశ్నించారు. ఇలాంటి హామీలను ఎవరు నమ్మరని పేర్కొన్నారు. అలాగే యువగళం పేరున యువకులను కూడా మోసం చేస్తున్నాడని 2014లో ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి హామీని నెరవేర్చలేదని ఆయన పేర్కొన్నారు. రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పి రుణాలు మొత్తం రుణమాఫీ చేయలేదని మళ్లీ రైతులను మోసం చేయడానికి ప్రజల ముందుకు ఎలా వెళతారని, తాకట్టు పెట్టిన బంగారాన్నికూడా విడిపిస్తారని హామీ ఇచ్చిన ఘనత చంద్రబాబు ఉన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉచిత కరెంటు ఇస్తామంటే చంద్రబాబు నాయుడు బట్టలు ఆరేసుకోవడానికి చెప్పలేదా అని పేర్కొన్నారు. ఆఖరికి ఎన్టీఆర్ జలసరి పేరు చెప్పి రెండు రూపాయలకే బిందె నీరు ఇస్తామని ఇచ్చారా అని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ నాయకుల మాటలు ఎవరు నమ్మరని ప్రస్తుతం ఇస్తున్న హామీలను కూడా ప్రజలు నమ్మడం లేదని పేర్కొన్నారు. బీసీలను మోసం చేసిన ఘనత చంద్రబాబు నాయుడుని నాయి బ్రాహ్మణులు చంద్రబాబు దగ్గరకు వెళితే తోక కట్ చేస్తారని వార్నింగ్ ఇచ్చిన ఘనత చంద్రబాబుదన్నారు. జడ్జీలుగా బీసీలు పనికిరారని సుప్రీంకోర్టుకు లేఖ రాసిన ఘనత చంద్రబాబుదని చివరకు తన కులాన్ని కూడా మోసం చేసి తాను లబ్ధి పొందాడని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, మండల విఫ్ బొడ్డు అప్పన్న, వైకాపా నాయకులు పేడాడ వెంకటరావు, సింగుపురం వినోద్, మెట్ట సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

నర్సీపురానికి నడక దారి

- యుద్ధ ప్రాతిపదికన పనులు
- మంత్రి డా.సీదిరి కృషి ఫలితం

విశాలాంధ్ర-పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ 8వ వార్డులో ఉన్న నర్సిపురం గ్రామ ప్రజలు కష్టాలు తీరాయి. దశాబ్దాలుగా రైల్వే వంతెనను ఉపయోగించి గ్రామానికి చేరుకునే ప్రజలకు వంతెన కాలం చెల్లడంతో రహదారిని రైల్వే అధికారులు మూసేశారు. దీంతో గ్రామానికి ప్రజలు చేరుకోవాలంటే చుట్టూ తిరిగి వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది. ప్రజల కష్టాలను తెలుసుకున్న రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మంత్రి హోదాలో రైల్వే డివిజన్ మేనేజర్ దృష్టికి అనేక సార్లు తీసుకువెళ్లారు. దీంతో రైల్వే ఉన్నతాధికారులు స్పందించి నూతనంగా వంతెన ఏర్పాటు పనులు శనివారం చేపట్టారు. గతంలో నర్సిపురం గ్రామానికి కాశీబుగ్గ నుంచి చేరాలంటే చుట్టు కిలోమీటరు పైన నడిచి రావాల్సిందే. అది కూడా గేటు పడితే వారి ప్రయాణం మరింత ఆలస్యమయ్యేది. వారి కష్టాలను గుర్తించిన రైల్వే ఉన్నతాధికారులు కొంత ఊరటనిచ్చి ఒక పుట్‌పాత్ ప్లై ఓవర్ వంతెనను రైల్వే స్టేషన్ మీదుగా నర్సిపురం ప్రజలు నడిచి వెళ్లేందుకు ఏర్పాట్లు చేసింది. ఆ వంతెనను కొన్ని సాంకేతిక కారణాల వలన రైల్వే అధికారులు మూసేశారు. నర్సిపురం గ్రామ ప్రజల ఇబ్బందులు మళ్లీ మొదటికి వచ్చాయి. పలాస ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు నర్సిపురం గ్రామ సమస్యపై స్పందించి ఉన్నతాధికారుల దృష్టికి అనేకసార్లు తీసుకు వెళ్లారు. దీంతో అధికారులు స్పందించి రైల్వే స్టేషన్ మీదుగా ప్రజల నడకదారి వంతెన నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ విషయాన్ని గమనించిన నర్సిపురం గ్రామ ప్రజలు శనివారం ప్రగతి భవనంలో మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజును కలిసి అభినందనలు తెలిపారు. ప్రజలు పడే కష్టాలను తెలుసుకొని వంతెన నిర్మాణానికి కృషి చేసి సహకరించినందుకు మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుకు కృతజ్ఞతలు తెలుపుతూ సన్మానించారు.

రాష్ట్రానికి జగన్ ఏమి మేలు చేశారో వైసీపీ నాయకులు చెప్పాలి

- జనసేన టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జీ కిరణ్,
టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : రాష్ట్రానికి ముఖ్యమంత్రివైఎస్. జగన్మోహన్‌రెడ్డి ఏమి మేలు చేశారో వైసిపి నాయకులు చెప్పాలని జనసేన టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కణితి కిరణ్, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్‌లు అన్నారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాలు మేరకు కోటబొమ్మాళి మేజరు పంచాయతీ పరిధిలో పలు గ్రామాల్లో ఆయన స్థానిక టిడిపి నాయకులతో కలిసి శనివారం బాబు ష్యురిటీ... భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్ళి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అందించబోయే పథకాలను ప్రమాణపత్రం ద్వారా ఇంటింటికి అందజేశారు. అంతకు ముందు తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి సారథ్యంలో గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది కార్యక్రమంలో భాగంగా కోటబొమ్మాళి- సంతబొమ్మాళి, కోటబొమ్మాళి- లఖందిడ్డి గ్రామాల రహదారిలో మాజీ ఎంపీపీలు తర్ర రామక్రిష్ణ, వెలమల విజయలక్ష్మి కామేశ్వర రావు, జనసేన టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జీ కణితి కిరణ్‌కుమార్, టిడిపి, జనసేన నాయకులతో కలిసి ఆయన రహదారిపై కూర్చోని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పూజారి శైలజ, గొండు లక్ష్మణరావు, కర్రి అప్పారావు, హనుమంతు అప్పలరాజు, సాసు మంతు ఆనంద్, బెండి అన్నపూర్ణ, దేవాది సింహాద్రి, జనసేన నాయకులు పాగోటి అనిల్‌కుమార్, పల్లి కోటేశ్వరరావు, ఇలవండ రమేష్, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాబు ష్యూరిటి ప్రజలకు కాదు... టిడిపి నాయకులకు

మేజరు పంచాయతీ
సర్పంచ్ సంజీవరావు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : టిడిపి నాయకులు ఇంటింటికి వచ్చి ఈ సారి చంద్రబాబునాయుడు గెలిపిస్తే మీకు బాబు ష్యూరిటీ... భవిష్యత్ గ్యారెంటీ చెబుతున్నారని... కానీ చంద్రబాబుకు గెలిపిస్తే టిడిపినాయకులకు, కార్యకర్తలకు భవిష్యత్ గ్యారెంటీయని, ప్రజలకు కాదని మేజరు పంచాయతీ సర్పంచ్ కాళ్ళ సంజీవరావు అన్నారు. శనివారం అయన పంచాయతీ పరిదిలో పలు కాలనీలలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి రాష్ట్రానికి మళ్ళి జగనన్నే ఎందుకు కావాలి అనే కార్యక్రమం పత్రాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు అందించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో స్థానిక టిడిపి నేతలు చెప్పిన అబద్ధపు మాటలను నమ్మవద్దని, చంద్రబాబకు ఓటేస్తే ఏ సంక్షేమ పథకం కావాలన్నా మళ్లి ఈ నాయకులు చుట్టూ మీ కాళ్ళు అరిగేలా తిరగాల్సి ఉంటుందని చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే మళ్ళి జన్మభూమి కమిటీలు వస్తాయని, వారు చెప్పిన సంక్షేమ పథకాలన్ని వారికి నచ్చిన వారికే అందుతాయని, ఆయినా చంద్రబాబు ఇచ్చిన మాట ఎప్పుడు నెరవేర్చలేదని అందుకే ఇచ్చిన హామీలు నూరుకు నూరుశాతం అమలుచేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ఓటువేసి మళ్లి ముఖ్యమంత్రిని చేద్దామని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

చిత్రలేఖనం పోటీలకు 40 మంది విద్యార్థులు హాజరు

విశాలాంధ్ర-నరసన్నపేట : స్థానిక శాఖ గ్రంథాలయంలో శనివారం చిత్రలేఖనం పోటీలు విద్యార్థులకు నిర్వహించారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ చిత్రలేఖనం పోటీలకు పలు పాఠశాలల నుండి సుమారు 40విద్యార్థులు హాజరయ్యారు. స్వాతంత్ర్య సమరయోధులకు చెందిన చిత్రాలను వేయాలని చెప్పటంతో విద్యార్థులు వారికి తెలిసిన స్వాతంత్ర్య సమరయోధుల చిత్రాలను వేశారు. ఈకార్యక్రమంలో శాఖా గ్రంథాలయాధికారి, ఛాయారతన్, ప్రభుత్వ బోర్డు హైస్కూల్ చిత్రలేఖనం ఉపాధ్యాయులు, ప్రదీప్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

పలాస ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-పలాస : టెక్కలి ఆర్.సి.ఎం పాఠశాలలో శనివారం జిల్లా స్థాయి 31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ (ఆఫ్‌కాస్ట్) పోటీల్లో పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభను చాటారు. పర్యవరణ వ్యవస్థ ఆరోగ్యం కోసం సామాజిక మరియు సాంస్కృతిక విభాగంలో ప్రథమ స్థానం సాధించి ఈ నెల 29, 30 తేదీల్లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులు డి.యుగంధర్, డి.రాకేష్, సలహాదారుడు జె.షన్ముఖ రావులను శనివారం పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు డి.దాసరథి, పి.డి తవిటయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

గ్రామీణ ప్రజలకు ఆర్టీసీ ద్వారా మెరుగైన సేవలందించాలి

మండల సమావేశంలో
ప్రశ్నించిన సభ్యులు

విశాలాంధ్ర-మందస: ఏపీఎస్ఆర్టీసీ ద్వారా గ్రామీణ, మారుమూల గ్రామాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించాలని పలువురు సభ్యులు ఆర్టీసీ అధికారులను కోరారు. శనివారం మందస ఎంపిపి డొక్కరి. దానయ్య అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలిగాం, హరిపురం సర్పంచులు టి. చంద్రశేఖర్, జె.పురుషోత్తం లు మాట్లాడుతూ శ్రీకాకుళం,పలాస, టెక్కలి డిపోల ఆర్టీసీ బస్సులు హరిపురం గ్రామంలోకి రాకుండా జాతీయ రహదారి మీదగా దారిమళ్లి వెళ్లిపోవడం వలన చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు సౌకర్యం లేని బస్సు లు ఎందుకని ప్రశ్నించారు.ఆర్టీసీ బస్సులను దారి మళ్లించకుండా హరిపురం మీదగా వెళ్లేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు. అదే విధంగా కొండలోగాం, కుసుమల, టంగరపుట్టి గిరిజన గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యాలను పునరుద్ధరించాలని జడ్పిటిసి సవర.చంద్రమ్మ, కుసుమల సర్పంచ్ సుధాకర్ లు కోరారు. గడచిన నాలుగైదు మండల పరిషత్ సమావేశాలకు ఆర్టీసీ అధికారులు ఎందుకు హాజరు కావడం లేదని,మీకు బాధ్యత లేదా? అని ఎంపీపీ డొక్కరి.దానయ్య ప్రశ్నించారు. కుసుమల పంచాయతీ లో అంగన్వాడీ కేంద్రాలకు పోయిన గుడ్లు పంపిణీ చేయడం జరిగిందని స్థానిక సర్పంచ్ సుధాకర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ మంగమ్మ దృష్టికి తీసుకువెళ్లారు. మందస మేజర్ పంచాయతీలో పలు వీధులకు నీటి సరఫరా జరగడం లేదని ఎంపీటీసీ కంచి బెహరా ఆర్ డబ్ల్యు ఎస్ ఇంజనీరింగ్ అధికారి ప్రసన్న కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. మందస మండలంలో పంట నష్టానికి సంబంధించిన నివేదికను తయారుచేసి ఉన్నతాధికారులకు అందజేసినట్లు వ్యవసాయ అధికారి నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి.తిరుమలరావు, వైస్ ఎంపీపీ కె. ఆదినారాయణ,సివిల్ సప్లై డిటి రవికుమార్, పిఎ సిఎస్ అధ్యక్షులు సౌ్ర.డిల్లేశ్వరరావు మరియు వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం సమస్యల పరిష్కారానికి కలెక్టర్‌కు వినతి

విశాలాంధ్ర-సోంపేట : ఇచ్ఛాపురం నియోజకవర్గంలోని అనేక అభివృద్ధి పనులతో పాటు సమ స్యల పరిష్కారానికి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఇచ్ఛాపురం వైసీపీ కన్వీనర్ పిరియా సాయిరాజ్ శనివారం కలక్టరేట్‌లో కలిసి వినతిపత్రాలు అందజేశారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని కోరారు. పైడిగాం ప్రాజెక్టును అభివృద్ధి చేయాలని కోరారు. బాహుదానదిపై బ్రిడ్జి నిర్మాణానికి టెండర్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని కోరారు. కవిటి మండలంలో దశాబ్దాలుగా హక్కులోను, అనుభవంలో ఉన్న భూములను రీసర్వే ద్వారా పాస్‌బుక్‌లు ఇప్పించాలని కోరారు.

వేరుశెనగ విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం బోరుభద్ర రైతు భరోసా కేంద్రంలో వేరుశనగ విత్తనాలను సంతబొమ్మాళి మండలము ఎంపీపీ మెరుగు రాజేశ్వరి అప్పారావు రైతులకు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో బోరుభద్ర పంచాయతీ సర్పంచ్ భసకల లక్ష్మీకాంతం లక్ష్మయ్య, ఎంపీటీసీ చింతాడ చిన్నారావు, సచివాలయ సిబ్బంది, వార్డు సభ్యులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు, రైతులు ఉన్నారు.

సమాజంలో పురుషులకు ఉన్నత స్థానం

విశాలాంధ్ర-కాశీబుగ్గ: సమాజంలో పురుషులకు ఉన్నత స్థానం ఉందని, కుటుంబ పెద్దగా తన విధి నిర్వహణలో సక్రమంగా నిర్వహించినప్పుడే ఆ కుటుంబం అభివృద్ధిలో ఉంటుందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, మదర్ తెరిసా పాఠశాల చైర్మన్ వజ్జ బాబూరావు అన్నారు. శనివారం పలాస మదర్ తెరిసా పాఠశాలలో పురుషుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురుషులు తమ విధి నిర్వహణను సక్రమంగా నిర్వహించడమే కాకుండా భార్యలను, మహిళలకు గౌరవించాలన్నారు. అనంతరం వజ్జ బాబూరావుతో పాటు పాఠశాలలో పని చేస్తున్న పురుషుల ఉపాధ్యాయులను మహిళా ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వజ్జ గంగా భవాని, వజ్జ అవినాష్, ఇన్చార్జి ఆర్ ప్రసాదరావు, ఉపాధ్యాయులు జోగారావు, కూర్మారావు, చిరంజీవి, పిట్ట లక్ష్మణరావు, ఉపాధ్యాయురాలు శశిరేఖ, బేబీ, కల్పన, స్రవంతి, యశోద తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకే మన ఓటు...

- ప్రత్యర్థుల గుండెల్లో తుపాన్
- ఎమ్మెల్యే శాంతి...

విశాలాంధ్ర-హిరమండలం : రాష్ట్ర భవిష్యత్తు సీఎం జగన్ మోహన్ రెడ్డి తోనే సాధ్యమని ఫ్యాన్ గుర్తు కే ఓటు వేసి ప్రత్యర్థుల గుండెల్లో తుఫాన్‌లా ఓటర్లు అంతా ఉండాలని స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. శనివారం సాయింత్రం రుగడ సచివాలయం పరిధిలోని కొమనాపల్లి, రుగడ గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాంతి ప్రతీ ఇంటికి వెళ్లి జగన్ మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అందుతున్నదీ.. లేనిది అరా తీసి యోగా క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మళ్ళీ మళ్ళీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ని ముఖ్య మంత్రి ని చేయాలని పిలుపు నిచ్చారు. మనభారత్ దేశంలో ఏ రాష్ట్రము లోని లేని సంక్షేమ పథకాలు ఒక్క ఆంధ్రప్రదేశ్ లోనే సీఎం జగనన్న ప్రవేశ పెట్టి కొనసాగిస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, అధికారులు, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే ధరలు తగ్గుతాయి

టిడిపి సీనియర్ నాయకుడు గొండు లక్ష్మణరావు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే పెరిగిన ధరలు తగ్గుతాయని దీంతో పేదల కష్టాలు తీరుతాయని లేకుంటే కష్టాలు మరింత పెరుగుతాయని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ గొండు లక్ష్మణరావు అన్నారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాలు మేరకు మండలం చీపుర్లపాడు పంచాయతీ ఊడికలపాడు గ్రామంలో ఆయన స్థానిక టిడిపి నాయకులతో కలిసి శనివారం భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్ళి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అందించబోయే పథకాలను ప్రమాణపత్రం ద్వారా ఇంటింటికి అందజేశారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు పొన్నాన అప్పన్న, నేతింటి జగన్నాధరావు, నేతింటి అప్పన్న, పొన్నాన రమణ, రోణంకి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఆలాగే హరిశ్చంద్రపురం పంచాయతీ పెద్ద హరిశ్చంద్రపురంలలో టిడిపి నాయకులు హనుమంతు అప్పలరాజు ఆద్వర్యలో, పెద్దబమ్మిడి, సరియాపల్లి, తిలారు గ్రామాల్లో టిడిపి నాయకులు తర్ర రామక్రిష్ణ, వెలమల కామేశ్వరరావు, భవిష్యత్‌కు గ్యారెంటి కార్యక్రమం నిర్వహించారు.

గణితంపై భయాన్ని తొలగించడానికే దశావధానం

- గణిత అవదాణి తిరుపతిరావు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : గణితంపై భయాన్ని తొలగించి, ఆసక్తి కల్గించటానికి గణిత దశావధానం ఎంతో దోహదపడుతుందని కంచిలి మండలం బూరగాం గ్రామానికి చెందిన గణిత అవధాని మద్దు తిరుపతిరావు అన్నారు. శనివారం స్థానిక జిల్లాపరిషత్ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.గోవిందరావు ఆద్వర్యంలో నిర్వహించిన గణిత దశావధానం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు వివిధ అంశాలపై అడిగిన ప్రశ్నలకు క్షణాల్లో జవాబులు చెప్పి అందరిన్నిఆశ్చర్య పర్చారు. గణితంలో ఘనమూలాలు, పంచమ మూలాలు, సమస్యాపేరణం, వారగణన, దత్తభస్వాంకం తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం స్థానిక మండల విద్యాశాఖాదికారి ఎస్. అప్పలరాజు అద్వర్యంలో తిరుపతిరావుకు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది కె. చలపతిరావు, సామ సంజీవరావు, మెట్ట వేణు, శేషాచలం, కెఆర్‌కె రెడ్డి, నీలం, సోమశేఖరరావు, నిర్మల, ఉషారాణి, విజయలక్ష్మి, రమణమూర్తి, నీరజ, సన్యాసమ్మ సిబ్బంది పాల్గొన్నారు.

బడికి వెళ్లాలంటే భయం భయం

శిథిలావస్థకు చేరిన పాఠశాల

విశాలాంధ్ర-నందిగాం : మండలం సైలాడ పంచాయతీ బంజీరిపేట గ్రామంలో ఉన్న పాఠశాల శిథిలావస్థకు చేరుకుంది. దీంతో ఎప్పుడు కూలుతుందోనని భయాందోళనలో పిల్లలు కొట్టుమిట్టాడు తున్నారు. స్లాబులు పెచ్చులు వూడడం తో పాటు గోడలు బీటలు వారడం తో బడికి వెళ్లాలంటే పిల్లలు భయపడుతున్నారు. వర్షం పడితే చాలు స్కూలుకి నీరు చేరడంతోపాటు పాఠశాల వెనక భాగం నుంచి పాములు చేరడం వలన పిల్లలు నానా అవస్థలు పడుతున్నారు.

గ్రామస్తులు ఎన్నిసార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లిన సమస్య మాత్రం పరిష్కార మార్గం చూపడం లేదు ఎంఈఓ: మేం అధికారులకు విన్నవిస్తున్నాం వాళ్ల నుంచి స్పందన రావడం లేదు మేమేం చేయలేమంటూ చేతులెత్తేస్తున్నారు. దీనిపై విశాలాంధ్ర సంప్రదించగా... నాదు నేడులో స్కూలు రూపురేఖలు మారుస్తున్నామని ఒక వైపు వైసిపి ప్రభుత్వం చెప్తున్నప్పటికీ వాస్తవానికి దానికి విరుద్ధంగా ఉంది. దీనిపై అధికారులు స్పందించి ప్రమాదం జరగకముందే శిథిల భవనంలో ఉన్న బడిని పక్కా భవనంగా మార్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

శ్రీరామ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-హిరమండలం: మండలకేంద్ర మైన హిర మండలం మేజర్ పంచాయతీలోని శ్రీరామ జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి మురపాక ముఖలింగం రాష్ట్ర స్థాయిలో జరిగిన ఆటల పోటీల్లో సాఫ్ట్ బాల్ విభాగంలో ద్వితీయ స్థాయి బహుమతి పొందాడని కరస్పాండెంట్ .రెడ్డి గోపాల్ రావు శనివారం తెలిపారు. ఈ క్రీడలు ఈనెల 11 నుండి 14వ తేదీలలో బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ ఆర్ గోపాల్ రావు మాస్టర్ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు క్రీడారంగంలో అత్యుత్తమ ప్రతిభను కనపర్చినందుకు చాలా ఆనందంగా ఉందని భవిష్యత్తులో జాతీయస్థాయిలో కూడా ఇదే స్ఫూర్తితో రాణించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శాంతారావు, ఏవో జి సురేష్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు విజేతను అభినందించారు.

రక్తదానంపై అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర-మందస : ప్రతి ఒక్కరు రక్తదానంపై అవగాహన పెంచుకోవాలని మందస ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ చింతాడ శరత్‌కుమార్ అన్నారు. శనివారం శ్రీపవన్‌పుత్ర సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదానంపై అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సమాజం పట్ల బాధ్యత పెంచుకోవాలని, విద్యార్థి దశ నుంచే రక్తదానంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. 18 ఏళ్లు నిండిన యువతియువకులు రక్తదాతలుగా మారి వేరొకరి ప్రాణాలను కాపాడాలని అన్నారు. సంస్థ వ్యవస్థాపకులు మజ్జి భాస్కరరావు మాట్లాడుతూ ఉద్దానంలో ఎంతో మంది కిడ్నీ సమస్యలతో బాధపడుతున్నారని, వారందరికీ కూడా ఎప్పటికప్పుడు రక్తం అవసమవుతుందని, అలాగే గర్భిణీలు ప్రమాదాలకు గురైన వారికి అత్యవసర సమయంలో రక్తం అందకుండా ఎన్నో ఇబ్బందులు పడుతుంటారని అన్నారు. వారందరికీ తగిన సమయంలో రక్తం అందించదానికి తమ సంస్థ అహర్నిశలు ప్రయత్నిస్తునే ఉంటుందన్నారు. రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ పివోలు బి.ప్రవీన్, ఈశ్వరరావు, రమణమూర్తి, సంస్థ సభ్యులు ఆనంద్, అధ్యాపకులు, వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

పలాస బిజెపి కన్వీనరుగా రామానందస్వామి

విశాలాంధ్ర-పలాస : పలాస నియోజకవర్గం బిజెపి కన్వీనరుగా పలాస జాతీయ రహదారిలో ఉన్న శ్రీబంకేశ్వరిమాత దేవాలయం పూజారి రామానందస్వామిని పార్టీ అధిష్టానం నియమించింది. ఈ మేరకు ఆయనకు శనివారం ఉత్తర్వులను అందుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దివంగత నేత మాజీ ఎం.పి డాక్టర్ విశ్వనాధం నాయకత్వంలో బిజెపిలో చేరి పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేశానని, పార్టీ తన సేవలను గుర్తించి సముచిత స్థానం కల్పించినందుకు రాష్ట్ర అధ్యక్షులు పురంధేశ్వరి, జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు. సుస్థిర పాలన బిజెపితోనే సాధ్యమని, ప్రధాని మోడి నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే అగ్రగామిగా నిలుస్తుందని అన్నారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని, అందర్ని కలుపుకొని పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. అలాగే పలాస కాశీబుగ్గకు చెందిన పాలవలస వైకుంఠరావు (జిల్లా ప్రధాన కార్యదర్శిగా), కొర్రాయి బాలక్రిష్ణ యాదవ్ (జిల్లా ఉపాధ్యక్షులుగా), వైశ్యరాజు రాజు (పలాస కాశీబుగ్గ పట్టణ అధ్యక్షులుగా), గుంటి అప్పారావు (ఎస్సీ మోర్చా), హనుమంతు రామారావు (ఓబిసి జిల్లా ఉపాధ్యక్షులుగా) పార్టీ నియమించింది. సమావేశంలో మున్సిపాలిటీ బిజెపి ఇన్‌చార్జి న్యాయవాది విఘ్నేష్‌లు పాల్గొన్నారు.

రైతుల వద్దకే వెళ్లి ధాన్యం కొనుగోలు చేయాలి

జనసేన నాయకులు హెచ్.కె.శ్రీకాంత్

విశాలాంధ్ర-పలాస: ప్రతి ధాన్యపు గింజ రైతుల వద్దకే వెళ్లి ప్రభుత్వం కొనుగోలు చేయాలని జనసేన పార్టీ నాయకులు హరీష్‌కుమార్ శ్రీకాంత్, కొన క్రిష్ణారావులు కోరారు. ఈ మేరకు శనివారం పలాస ఆర్డీవో భరత్‌నాయిక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఏడాది పంటలు బాగా పండినా ప్రభుత్వం రైతు వద్దకు వెళ్లి ధాన్యం కొనుగోలు చేయడంతో విఫలం చెందిందని, ఈ ఏడాది వర్షాలు లేక నీరు అందక అధిక పంట నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివలన పెట్టుబడులు పెట్టిన రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని, ప్రభుత్వం తక్షణమే పంట నష్టపరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. పలాస నియోజకవర్గంలో గల మందస, పలాస, వజ్రపుకొత్తూరు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని కోరారు. నీటి సదుపాయం ఉన్న ప్రాంతంలో కాస్త పండిన పంటలను రైతులు భరోసా కేంద్రాలకు వెళ్లి ధాన్యం అమ్మేందుకు రైతులు మరింత భారం పడుతున్న కారణంగా వారు పంట నిల్వ ఉంచిన ప్రదేశానికే ప్రభుత్వం వెళ్లి కొనుగోలు చేసి రైతుకు పెట్టుబడి భారం తగ్గించాల్సిందిగా కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో జనసేన జిల్లా కార్యక్రమాల కమిటీ సభ్యులు గిరిబాబు, కిరణ్‌లు ఉన్నారు.

కళ్ళను పరిరక్షించుకోవాలి

విశాలాంధ్ర -వజ్రపుకొత్తూరు: ప్రతీ ఒక్కరూ తమ కళ్ళను పరిరక్షించుకోవాలని గరుడ భద్ర సర్పంచ్ గూడ గిరిజ ఈశ్వరరావు అన్నారు. శనివారం సచివాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కంటి పరీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం కంటి డాక్టర్ రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.గరుడ భద్ర పంచాయతీ పరిధిలో 38 మందికి కళ్లద్దాలను సర్పంచ్ గూడ గిరిజ ఈశ్వరరావు పంపిణీ చేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేసే ప్రభుత్వం అని దానికి అనుగుణంగానే కంటి రోగులకు కళ్లద్దాలు పంపిణీ అని అన్నారు. ప్రతీ పేద వాడికీ విద్య, వైద్యం సక్రమముగా అందించటమే జగనన్న ధ్యేయమని అందుకే మనమంతా మళ్లీ జగన్ మోహన్ రెడ్డి ను, ముఖ్యమంత్రిగా, పలాసలో డాక్టర్ అప్పలరాజును శాసనసభ్యునిగా గెలిపించుకోవాలని, అందుకు ప్రతీ ఒక్కరూ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వై.ఆనందరావు, జి.ధనరాజ్, జి.జానకిరావు, టి.కృష్ణమూర్తి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వై.మహిజా, పంచాయతీ కార్యదర్శి బి.మోహనరావు, ఏ.ఎన్.ఎం. ఎస్.భారతి, ఆశా కార్యకర్త ఇ.చామంతి, మహిళలు పాల్గొన్నారు.

డబల్ ఓట్లుపై విచారణ చేయాలి

మాజీ ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి

విశాలాంధ్ర-నరసన్నపేట : నియోజకవర్గంలో డబల్ ఓట్లపై విచారణ చేయాలని మాజీ ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి అన్నారు. శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో పలు రాజకీయ పార్టీల ముఖ్య నాయకులతో నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి, జయదేవి సమావేశమయ్యారు. ఈ సంధర్భంగా మాజీ ఎమ్మెల్యే, రమణమూర్తి మాట్లాడుతూ నియోజకవర్గంలో నేటికి ఒక్క ఇంటి నెంబర్‌తో ఓటర్ లిస్ట్‌లో సుమారు 10నుండి 40వరకూ 1227ఓట్లు వున్నాయని తెలిపారు. అలాగే నియోజకవర్గం పరిధిలో 1470డబల్ ఓటర్లు వున్నాయని సమాచారమందించారు. ఈ విషయమై నియోజకవర్గ రిటర్నింగ్ అధికారిణి, జయదేవి మాట్లాడుతూ డబల్ ఓట్లపై విఆర్వోలు, బిఎల్‌వోలతో విచారణ చేయిస్తామని, డబల్ ఓట్లు వుంటే వాటిని తొలగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, సింహాచలం, సిఎస్ డిటి, శ్రీనివాసరావు, ఎన్నికల అధికారి, శరత్, శ్రీనివాసరావు, ఎంపిపి, ఆరంగి మురళీధర్, వైసిపి ప్రతినిధులు, చింతు రామారావు, రాజాపు అప్పన్న, బొబ్బాది ఈశ్వరరావు, జనసేన నియోజకవర్గ ఇంఛార్జ్, బలగ ప్రవీణ్‌కుమార్, పోలాకి జనసేన మండల అధ్యక్షులు, నందుపల్లి దండాసి, వారధి వరలక్ష్మి, టిడిపి ప్రతినిధులు, రోణంకి కృష్ణంనాయుడు, భైరి భాస్కరరావు, శిమ్మ చంద్రశేఖర్, మిరియాపల్లి వెంకట అప్పలనాయుడు, అడపా చంద్రశేఖర్, సరిపల్లి మధు, పీస కృష్ణ, బోయిన సతీష్, గురుగుబిల్లి ఝాన్సీ, వూణ్ణ వేంకటేశ్వరరావు, బిజేపి ప్రతినిధులు, మహారాణ తదితరులు పాల్గొన్నారు.

నియోనాటల్ 108 సేవలు ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలి

విశాలాంధ్ర-మెళియాపుట్టి: నియోనాటల్ 108 సేవలు ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలని చాపర వైద్యులు హిమంతలక్ష్మీ అన్నారు. శనివారం మండలంలోని చాపర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నియోనాటల్ 108 వాహనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాతా శిశు మరణాల నివారణలో బాగంగా అప్పుడే జన్మించిన చిన్నారులను అత్యవసర సమయాల్లో ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 108 నియోనాటల్ అంబులెన్స్ సర్వీసును ప్రారంభించారని వీటిలో వున్న అత్యాధునిక వైద్య పరికరాలు, ఇంక్యుబేటర్, మోనిటర్, డబుల్ ఆక్సిజన్, సిరెంజ్ పంపు, ఇన్ఫ్యూజన్ పంపు గురించి హాస్పిటల్ సిబ్బందికి వివరించారు. అనంతరం వాహనాల ద్వారా శిశువులను జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలకి మాత్రమే కాకుండా రోగి కోరిన ప్రైవేటు ఆసుపత్రులకు సైతం తరలిస్తారని తెలిపారు. ఈ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆమెతో పాటు టెక్కలి నియోనాటల్ 108 సిబ్బంది, ఈఎన్టీ దేవాది శ్రీనివాస రావు, పైలట్ జోగి ఆదినారాయణ, పి హెచ్ సి సిబ్బంది శాంతిప్రియ, త్రివేణి, కృష్ణవేణి, లక్ష్మీ, పద్మావతి తదితరులున్నారు.

బాలల హక్కుల పరిరక్షణ లక్ష్యంగా ప్రభుత్వం కృషి

శాసన సభాపతి తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: భావి భారతాన్ని తీర్చిదిద్దే బాలల అభివృద్ధికి, వికాసానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంత గానో కృషి చేస్తుందని రాష్ట్ర శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. బాలల హక్కుల పరిరక్షణలో ఆంధ్రప్రదేశ్ ముందుంద న్నారు. శ్రీకాకుళం కొత్త రోడ్డు సమీపంలోని శాంతి కన్వెన్షన్ హాల్ లో శనివారం ఏపీ బాలల హక్కుల కమిషన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బాలల హక్కుల పరిరక్షణ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని అన్నారు. పాఠశాల అభివృద్ధి కోసం నాడు - నేడు వంటి ఒక గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని చెప్పారు. బాలల సంరక్షణ, సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందన్నారు. బాలల సంరక్షణ హక్కుల పరిరక్షణ కోసం స్వచ్ఛంద సంస్థలు తమ వంతు కృషి చేయాలి అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం విసి ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధి ద్వారా సమాజంలో సమూల మార్పులు తీసుకురావచ్చన్నారు. బాలల హక్కుల పరిరక్షణ కోసం వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. బాలలందరినీ బడికి తీసుకువచ్చేందుకు వీలుగా అమ్మ ఒడి కార్యక్రమం ఎంతోగానో ఉపయోగపడిందని పాఠశాలల్లో సదుపాయాల అభివృద్ధికి నాడు నేడు కార్యక్రమం దోహద పడిందని అన్నారు. కార్యక్రమంలో ఎం ఎల్ సి లు నర్తు రామారావు పి రఘువర్మ ఏపీ బాలల హక్కుల కమిషన్ సభ్యుడు గోండు సీతారాం, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యురాలు పేడాడ రమణి కుమారి తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీ డైరెక్టర్గా బాలాజీ బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీ (ఆర్జీయూకేటీ) పరిధిలోని శ్రీకాకుళం ట్రిపుల్‌ఐటి క్యాంపస్ డైరెక్టర్గా ప్రొఫెసర్ కొక్కిరాల వెంకట గోపాల ధన బాలాజీ శనివారం బాధ్యతలు స్వీకరించారు. గీతం యూనివర్సిటీ (విశాఖపట్నం) లో 2019 - 21 వరకు రిజిస్ట్రార్ గా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులపై ఒత్తిడి లేకుండా అత్యుత్తమ ఫలితాలు సాధించేలా క్యాంపస్ ను తీర్చిదిద్దామని చెప్పారు. తరగతులను పకడ్బందీగా నిర్వహించి విద్యార్థుల్లో ఉపాధి, ఉద్యోగం నైపుణ్యాలను అభివృద్ధి చేస్తామన్నారు. ఇప్పటివరకు క్యాంపస్ డైరెక్టర్గా పని చేసిన ప్రొఫెసర్ పెద్దాడ జగదీశ్వరరావు ఇక్కడ రిలీవ్ అయి తన మాతృ సంస్థ అయిన ఆంధ్ర యూనివర్సిటీ (విశాఖపట్నం) వెళ్ళిపోయారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డి ప్రొఫెసర్ ఎల్ సుధాకర్ బాబు, ఏవో ముని రామకృష్ణ, అకాడమిక్ డీన్ కొర్ల మోహన్ కృష్ణ చౌదరి, ఫైనాన్స్ ఆఫీసర్ ఎస్ అసిరి నాయుడు స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ రవి డిప్యూటీ ఏవో రఘుపతిరావు పిఆర్ఓ మామిడి షణ్ముఖ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

క్విజ్ పోటీలతో మేధాశక్తి పెరుగుతుంది

ఎస్ఎస్ఎన్ విద్యాసంస్థ కరస్పాండెంట్ చంద్రశేఖర్

విశాలాంధ్ర -సంతబొమ్మాలి : పోటీలతో విద్యార్థుల్లో మేధాశక్తి పెరుగుతుందని నౌపడ ఎస్ ఎస్ఎన్ విద్యానికేతన్ కరస్పాండెంట్ ఎం.చంద్రశేఖర్ అన్నారు. 56వ జాతీయ గ్రంథాలయాల వారోత్సవాల సందర్భంగా, నౌపడ శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయాళ శాఖ అధికారి బి. రూపావతి ఆధ్వర్యంలో, ఎస్ ఎస్ ఎన్ విద్యాసంస్థ విద్యార్థులుకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రంథాలయాల్లో ఎంతో మేధా శక్తినిచ్చిన పుస్తకాలు లభ్యమవుతాయని, అటువంటి గ్రంథాలయాలను విద్యార్థులు, పాఠకులు వినియోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ ఎన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.జ్యోతి, ఉపాధ్యాయులు నాగమణి, మనోజ్‌కుమార్, సంతోషిని, కమల విద్యార్థులు, గ్రంథాలయ సహాయకులు ఎన్ ప్రసాద్ ఉన్నారు.

కాలువలో పూడికలు తొలగించిన సర్పంచ్ 'బురల్లి'

విశాలాంధ్ర-నరసన్నపేట : కార్తీక మాసం సందర్భంగా సంతతోట వద్ద వున్న గోరువాని చెరువుకు సాగునీరు అందించే కాలువలో పూడికలు అధికంగా వుండటంతో మేజర్ పంచాయితీ సర్పంచ్, బురల్లి శంకరరావు జెసిబితో శనివారం తొలగించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్ము జంక్షన్ నుండి గోరువాని చెరువు వరకూ వున్న వంశధార కాలువలో పూడికలు ఎక్కువగా వుండటంతో కార్తీక మాసంలో చెరువులో దీపాలు వదిలే మహిళలకు తీవ్ర ఇబ్బందులు కల్గటం వలన కాలువలో పూడికలు తొలగించి, పూర్తి స్థాయిలో చెరువుకు నీరు పెట్టారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, సాసుపల్లి కృష్ణబాబు, వార్డ్ మెంబర్స్, గణగళ్ళ వేంకట శ్రీనివాసరావు, బంకుపల్లి లోకనాధశర్మ, వండాన లక్ష్మణరావు, వైసిపి ప్రతినిధి, పెద్దిరెడ్ల రాము తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ మ్యాచ్ వీక్షించేందుకు కలిశెట్టి ఏర్పాట్లు

విశాలాంధ్ర-రణస్థలం: మండల హెడ్ క్వార్టర్స్ నందు నిఖిల కలిశెట్టి విద్యా వైద్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అతి పెద్ద స్క్రీన్ పై రేపు జరగబోయే ఇండియా, ఆస్ట్రేలియాలపై మ్యాచ్ లైవ్ స్ట్రీమింగ్ చేయబడుతుందని, క్రికెట్ అభిమానులు, ప్రజలందరూ వచ్చి అతి పెద్ద ఎల్ఈడి స్క్రీన్ పై వీక్షించాలని నిఖిల కలిశెట్టి విద్యా వైద్య చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కలిశెట్టి అప్పలనాయుడు ప్రజలను కోరారు.

జగనన్నతోనే పేదలకు పూర్తి స్థాయిలో మేలు జరుగుతుంది

ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్

విశాలాంధ్ర-కవిటి: విద్య, వైద్య, వ్యవసాయ రంగాలలో వినూత్న సంస్కరణలను తీసుకొచ్చి సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలిపిన సంక్షేమాభివృద్ధి సారధి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని కవిటి మండలం ఎం పి పి ప్రతినిధి, వైయస్సార్సీపి మండల కన్వీనర్ కడియాల ప్రకాష్ బెజ్జిపుట్టుగ గ్రామస్తులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం బెజ్జిపుట్టుగ సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం ద్వారా ఇంటి ఇంటికీ వెళ్లి ప్రజాఅభిప్రాయం సేకరిస్తూ సంబంధించిన లబ్దిదారులతో ముచ్చటిస్తూ వివిధ సంక్షేమ పథకాల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా లక్షలు సంఖ్యలో కుటుంబాలకు ప్రభుత్వం చేకూర్చిన లబ్దిని గుర్తు పెట్టుకోవాలని కోరారు.దేశంలో ఏ రాష్ట్రంలోని అమలు కానన్ని సంక్షేమ పథకాలు ఆంధ్రప్రదేశ్ లోనే అమలవుతున్నాయన్నారు. దేశంలో ఎక్కడా జరగనన్ని విద్యా సంస్కరణలు మన రాష్ట్రంలో జరిగాయన్నారు.వైద్య రంగంలో వినూత్న మార్పులు తీసుకొస్తూ జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రతి కుటుంబాన్ని కి ఉచితంగా వైద్యాన్ని అందించామన్నారు.మ్యానిఫెస్టోలో చెప్పినవే కాకుండా చెప్పని హామీలను కూడా చేసి చూపిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు.ప్రజా సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సీఎం రూపొందించారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కుల,మత,వర్గ,పార్టీలకు అతీతంగా 100 శాతం సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు.ఈ నాలుగున్నరేళ్ళ కాలంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమంపై ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ప్రజా సమస్యలను తెలుసుకొని ఎప్పటికప్పుడు వాటిని పరిష్కరించేలా సచివాలయ సిబ్బందికి,అన్ని శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు, సూచనలు ఇస్తున్న ఘనత వైసీపీ సర్కార్ కే దక్కుతుందన్నారు.ఇటువంటి ప్రజా ప్రభుత్వం కలకాలం కొనసాగాలంటే సీఎంగా జగన్మోహన్ రెడ్డి కొనసాగటం చారిత్రక ఆవశ్యకం అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు పాండవ చంద్రశేఖర్,వైస్ ఎంపీపీ కర్రీ గోపయ్య, ఏఎంసి వైస్ చైర్మన్ ఎలమంచి నీలయ్య, జల్లు యుగంధర్, యర్ర రవి, బడ్డాయి మురళి తదితరులు పాల్గొన్నారు.

బెల్లుపడలో ఆధ్యాత్మిక శోభ

వైభవంగా శ్రీకృష్ణ దేవాలయం ప్రతిష్ఠ



విశాలాంధ్ర-సోంపేట/కంచిలి : కంచిలి మండలం బెల్లువడ గ్రామంలో శ్రీరాధాకృష్ణ దేవాలయ విగ్రహ ప్రతిష్టతో పాటు రాధా రుక్మిణి సమేత శ్రీకృష్ణ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలతో ఆధ్యాత్మిక శోభ వెల్లి విరుస్తోంది. గ్రామస్తులంతా ఎంతో భక్తిశ్రద్ధలతో ఆలయ నిర్మాణానికి సంబంధించి కోట్లాది రూపాయల ఖర్చుతో అందరినీ ఆకట్టుకునేలా ఎంతో ఉన్నతంగా నిర్మించిన శ్రీకృష్ణ దేవాలయం ప్రతి ఒక్కరికి కట్టి పడేస్తుంది. ఆలయ ప్రతిష్టతో పాటు విగ్రహాలు, శిఖర ప్రతిష్ట, ధ్వజస్తంభ స్థాపన మహోత్సవాలను గత గురువారం నుంచి ప్రారంభించి శనివారంతో దిగ్విజయంగా పూర్తి చేశారు. ఆలయంలో రాధా రుక్మిణి సమేత శ్రీకృష్ణ విగ్రహాలను ఘనంగా ప్రతిష్టింపజేశారు. వివిధ రకాల ప్రత్యేక పూజలతో శోభాయాత్రతో బెల్లుపడ గ్రామం గత మూడు రోజులుగా ఆధ్యాత్మిక కేంద్రంగా మారింది. చుట్టుప్రక్కల గ్రామాల నుంచి ఈ మహోత్సవానికి విచ్చేసిన వేలాది మంది భక్తులకు బెల్లుపడ గ్రామంలో దేవాలయ ప్రతిష్ఠ ఎంతో కనువిందు చేసింది. ఈ సందర్భంగా జలాదివాసం, అంకురార్పణం, ద్వారపూజ, యాగశాల ప్రవేశం, మండప సంస్కారం, అగ్ని ప్రతిష్ఠాపన, నీరాజన మంత్రపుష్పాలతో బెల్లుపడ గ్రామం భక్తి నిలయంగా మారి పెద్ద సంఖ్యలో భక్తులకు ఆదిత్యం కల్పించింది. ఈ సందర్భంగా పెద్దసంఖ్యలో మహిళలు సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. మూడు రోజులుగా అఖండనామ సంకీర్తనతో బెల్లుపడ గ్రామం మారుమ్రోగింది. విచ్చేసిన వేలాది మంది భక్తులకు మూడు రోజులుగా రేయింబవళ్లు అన్నసంతర్పణ భారీస్థాయిలో నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను కనువిందు చేసాయి.

బీసీలకు చట్ట సభల్లో 50శాతం రిజర్వేషన్ కల్పించాలి

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లాకా వెంగలరావు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: స్వతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నప్ప ట్టకీ బీసీలు నేటికి రాజ్యాధికారానికి దూరం గానే ఉంటున్నారని బీసీలు పాలకులు కాలేరా అంటూ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లాకా వెంగలరావు, జాతీయ కన్వీనర్ వై. నాగేశ్వరరావు యాదవ్, స్టేట్ కన్వీనర్ ఆవుల నర్సింగరావులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం స్థానిక ఎన్జీవో హోంలో నిర్వహించిన సమావేశంలో బీసీల సామాజిక రాజ్యాధికారం కోసం మరో స్వతంత్ర పోరాట రథయాత్ర పోస్టర్ ను ఆవిష్కరిం చారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టా చంద్రపతిరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో జనాభా ధామాషా పద్ధతిన బీసీలకు ఎమ్మెల్యేలు, మంత్రి పదవులు, పార్లమెంట్ సభ్యులుగా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. నేటికి సమాజంలో అసమానతలు కొనసాగుతున్నాయని పాలకుల ఆలోచన విధానం మారాలని ఇప్పటికైనా జనాభాధా మాషా) పద్ధతిన బీసీలకు రాజ్యాధికారం కల్పించా లని డిమాండ్ చేశారు. అదే ప్రధాన డిమాండ్ తో డిసెంబర్ 7న ఇచ్ఛాపురం ను ంచి తిరుపతి వరకు బీసీ రాజ్యాధికారం కోసం మరో స్వతంత్ర్య పోరాట రథయాత్ర నిర్వహిస్తున్నామని అన్ని వర్గాలను కలుపుకొని నిర్వహించే ఈ రథయాత్ర ద్వారా బీసీల్లో చైతన్యం నింపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీన ఢిల్లీరావు, ప్రధాన -ష్ట్ర కార్యదర్శి బాడాన దేవభూషణరావు, దుక్క లోకేశ్వరరెడ్డి, అమిరుల్లా బేగ్, పిట్టా భాగ్య చంద్ర, కద్దాల శ్యాముందరరావు, కాయితీన వెంకటరమణ, రౌతు శంకరరావు, పాలిన ప్రసాద్, వెంకటరావు తోపాటు పలు ల సామాజిక వర్గాల బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ వాహనాలపై భారత ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో ఏర్పాటు చేయాలి

భారతీయ జనతా యువమోర్చా జిల్లా అధ్యక్షులు బూరె నరేంద్ర చక్రవర్తి

విశాలాంధ్ర -టెక్కలి: జిల్లాలో ఉన్న రేషన్ వాహనాలపై భారత ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో ఏర్పాటు చేయాలని భారతీయ జనతా యువమోర్చా జిల్లా అధ్యక్షులు బూరె నరేంద్ర చక్రవర్తి ఆధ్వర్యంలో టెక్కలి ఎమ్ ఆర్ ఒ కి వినతి పత్రం శనివారం ఇచ్చారు. భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీకృష్ణ పిలుపుమేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రేషన్ ద్వారా ఇచ్చే ఆహార ధాన్యాలకు ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏటా రూ.6వేలు కోట్ల వెచ్చిస్తుందని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1.5 కోట్ల రేషన్ కార్డులలో 60 శాతం పైగా అంటే 89 లక్షల కార్డులకు నేషనల్ ఫుడ్ సొసైటీ యాక్ట్ 2013 రేషన్ ద్వారా ఆహార ధాన్యాలు పూర్తిగా అందుతున్నాయని మిగిలిన వారికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెచ్చిస్తుందని ఇందుకోసం ప్రతి నెల సుమారు 1.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాలను కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి వస్తున్నాయని 2022-2023 సంవత్సరానికి మాత్రమే ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం 17 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలు రాష్ట్ర ప్రభుత్వానికి అందించిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ సరుకులు ఇంటింటికి పంపిణీ చేసే వాహనాలు మొత్తం 9260 ఉన్నాయి. వీటిని 60 శాతం సబ్సిడీతో ఎస్సీ కార్పొరేషన్, బీసీ కార్పొరేషన్ ద్వారా వాహనదారులకు అందించారు. ఈ సబ్సిడీలో 60 శాతం నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని ఇదే తరహాలో భారత రాజ్యాంగం ఉమ్మడి జాబితా ప్రకారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో పలు సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రేషన్ అందిస్తున్న ప్రతి వాహనాలపై గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో పెట్టాల్సిన అవసరం ఉందని కానీ ఏ ఒక్క వాహనంపై భారత ప్రధాని నరేంద్రమోడీ ఫోటో ఏర్పాటు చేయకపోవడాన్ని భారతీయ జనతా యువమోర్చా తీవ్రంగా ఖండిస్తుందని కావున ఈ ఏడాది డిసెంబర్ 2 లోపు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 9260 రేషన్ వాహనాలపై దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో ఏర్పాటు చేయాలని బీజేపీ యువమోర్చా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో భారతీయ జనతా యువమోర్చా జిల్లా అధ్యక్షులు బూరె నరేంద్ర చక్రవర్తి , మండల బిజెపి ప్రధాన కార్యదర్శి శాసన పూరి శ్రీను, ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు జన్ని పరమేష్, యువ మోర్చా నాయకులు ధూపణ రాజ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బిల్లులిచ్చేందుకు వేధిస్తున్నారని ఎస్ఎంసీ మాజీ చైర్పర్సన్ ఆత్మహత్యయత్నం

- రాజకీయ కారణాలతో అకారణంగా చైర్మన్ నుంచి తొలగించడంపై మనస్థాపం
- బిల్లులడిగితే హెచ్ఎం చులకన చేసాడని ఆవేదన
- రూ.20 లక్షల నాడు-నేడు బిల్లులు కోసం ఘటన

విశాలాంధ్ర-పొందూరు: వైసీపీ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడం పై కాంట్రాక్టర్లు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేయడమే కాకుండా బిల్లులకోసం ఆత్మహత్య లు చేసుకున్న ఘటనలు జరిగాయి. మండలకేంద్రంలోను నాడు-నేడు పనులు నిర్వహిం చిన పిఎంసీ చైర్మన్ బిల్లులు చెల్లించకుండా వేధిస్తున్నారంటూ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన చోటుచేసుకుంది. ప్రభుత్వం బిల్లులు చెల్లించకుండా నిర్లక్ష్యం ఒక కారణమైతే, మం డలకేంద్రంలో వైసీపీలో వర్గవిబేదాలుతో బిల్లులు చెల్లింపుకు వేదిస్తున్నారని మరో ఆరోపణ వినిపిస్తోంది. మండలకేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల మాజీ చైర్పర్సన్ జి. హేమల త (పిట్లా రాధ) పాఠశాలల్లో నాడు-నేడు పనులక్రింద రెండేళ్ళక్రితం సుమారు రూ. 140 కోట్ల నాబార్డు నిధులతో నూతనభవనాలు నిర్మాణం. ఆధునికీకరణ పనులు చేపట్టారు. కోట్ల నాబార్డు నిధులతో నూతనభవనాలు నిర్మాణం, ఆధునికీకరణ పనులు చేపట్టారు. గతంలో స్పీకర్ కు అత్యంత విశ్వాసమైన కార్యక్తగా ఉండడంతో బిల్లులు వెంటవెంటనే చెల్లించారు. ఇటీవల స్పీకర్ వర్గంతో వీరు విభేదించడంతో బిల్లులు నిలిచిపోయాయి. సుమారు రూ 20 లక్షలు చెల్లించాల్సి ఉన్నా పిఎంసీ విభేదిస్తుందంటూ బిల్లులను నిలిపి వేసారు. ఈ బిలులకోసం ప్రస్తుత హెచ్ఎం పి. వెంకటరావు చుట్టూ తిరిగారు. బిల్లులు చెల్లించకపోవడంతో శనివారం ఉదయం పాఠశాలకు వచ్చి బిలుకోసం హెచ్ఎంను ప్రశ్నిం చారు. దీనిపై ఇద్దరిమధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అనంతరం బయటకు వచ్చి స్పృహ తప్పిపడిపోవడంతో పాఠశాల సిబ్బంది పొందూరులో ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఒంటిపై దగ్గర్లు వచ్చాయి పినాయిల్, లైజాల్ సేవించినట్లు తేలడం ప్రభుత్వఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స నిర్వహించి చికిత్సకోసం శ్రీకాకుళం రిమ్స్కు తరలించారు.

అకారణంగా చైర్మన్ పదవినుంచి తొలగించడంతో.. నాడు-నేడు బిల్లులు చెల్లించకపోవడంతోపాటు రాజకీయ కారణాలతో అకారణంగా రాధకు తెలియకుం డ్రా పిఎంసీ చైర్మన్ పదవినుంచి తొలగించడంపైనా తీవ్ర మనస్థాపానికి గురైంది. చైర్మన్ గా ఉండగా తనకు సమాచారం లేకుండా హెచ్ఎం సమావేశం నిర్వహించి పనులు చేప టకుండా నిర్లక్ష్యం చూపుతున్నాననే కారణం చూపిస్తూ పిఎంసీ సమావేశంలో రాధను చైర్మన్గా తొలగించి నూతన చైర్మన్ను ఎంపికచేయడంపైనా ఆవేదన వ్యక్తం చేస్తారు. వీటన్నింటికీ హెచ్ఎం మూలకారణమని కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు.

చైర్మన్ తొలగింపులోను నిభంధనలకు పాతర.. చైర్మన్ ను తొలగించి నూతన చైర్మన్ ఎంపికలోను పాఠశాలలో నిబంధనలు పాటించలేదు. చైర్మన్ అధ్యక్షతన నిర్వహించాల్సిన పిఎంసీ సమావేశానికి పాత చైర్మన్ రాధకు సమాచారం ఉన్నట్లు ఎటువంటి ఆధారాలు లేవు. చైర్మన్ ఎంపికల్లోను పాటించాల్సిన నిబంధనలు పాటించలేదు. నైతన చైర్మన్, వైస్చర్మన్ ఎంపికను మినిట్సుల్లో రెండులైనులో తేల్చి వ్రాసారు. పాత చైర్మన్ తొలగింపుకు కారణాలు చూపలేదు. చైర్మన్ను మార్చిన వారిలో కో-ఆప్షన్ సభ్యులు సంతకాలను తీసుకున్నారు. వాస్తవానికి ప్రస్తుతం ఎంతమంది సభ్యులు ఉన్నార నే సమాచారం అందించడంలోను హెచ్ఎం తడబాటు ప్రదర్శిస్తున్నారు.

అప్పులుచేసి కట్టి అప్పులపాలయ్యాను... మాజీ చైర్మన్, పిఎంసీ, జి హెచ్ఎస్ పొందూరు. జి. హేమలత(పిట్టా రాధ).పాఠశాలలో నాడు-నేడు పనులకు అప్పులు చేసి పనులు చేస్తాను.రాజకీయ కారణాలతో నన్ను చైర్మన్ గా తొలగించడంతో పాటు బిల్లులు చెల్లించడానికి వేధిస్తున్నారు. బిల్లులు అడిగితే హెచ్ఎం చులకనగా మాట్లాడుతున్నారు. ఎందుకు మారుస్తున్నారో చెప్పకుండా నన్ను చైర్మన్ గా తొలగించడం దారుణం ౖ పిఎంసీ అనుమతి కాగానే బిల్లులు చెల్లిస్తాం. పి. వెంకటరావు, హెచ్ఎం, పొందూరు

ప్రస్తుతం చెల్లించాల్సిన బిల్లులు గత హెచ్ఎం సమయంలో చేపట్టిన పనులవి. వాటికి సంభందించి నాకు ఎటువంటి రికార్డులు గత హెచ్ఎం అప్పటించలేదు. వాటి ఆధారంగా సంభందిత ఏఈ ప్రతిపాదనలు ఇస్తే పిఎంసీ అనుమతి తీసుకుని బిల్లులు చెల్లిస్తాం..

- పనుల బిల్లులు ఇస్తే ప్రతిపాదనలు సిద్ధం.

కిరణ్. ఏఈ నాడు-నేడు... నాడు-నేడు పనులకు సంభందించిన బిల్లులు అందిస్తే చేసిన పనికి బిల్లు ప్రతిపాదన చేస్తాం. ఇంకా రూ సుమారు 1560 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-రణస్థలం: పైడి భీమవరం ఏపీటోరియా (అరబిందో) పరిశ్రమలో పెన్సిలిన్ బ్లాక్ లో ఎలక్ట్రిషన్ గా విధులు నిర్వర్తిస్తున్న ఎం బాలకృష్ణ(30) విద్యుత్ షాకు తో మృతి చెందాడు. శనివారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. పూర్తి వివరాలు తెలియ రావాల్సింది. మృతుడు పూసపాటిరేట మండలం రెల్లివల గ్రామానికి చెందిన వివాహితడు.

టీడీపీతోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి

విశాలాంధ్ర-పొందూరు : తెలుగుదేశం పార్టీ విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబుతోనే రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సాధ్యపడుతుందని టీడీపీ జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ అన్నారు. మండలం కనిమెట్ట గ్రామంలో శనివారం బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అభివృద్ధి ఉంటేనే సం క్షేమం సాధ్యపడుతుందని అభివృద్ధి చేసి చూపడం చంద్రబాబుకే సాధ్యమన్నారు. ఇంటిం టికి వెళ్ళి రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం చేపట్టబోయే సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు రామ్మోహన్. యూనిట్ ఇన్చార్జి సీపాన శ్రీరం గ నాయకులు టిఎన్టియూసీ జిల్లా అధ్యక్షులు గాడు నారాయణరావు, బలగ శంకర బాస్కర్, కనిమెట్ట మాజీ సర్పంచ్ అన్నెపు శ్రీను. బాడాన గిరి తదితరులు పాల్గొన్నారు.

యలమంచిలి గ్రామంలో గడప గడకు మన ప్రభుత్వం కార్యక్రమం

విశాలాంధ్ర-జలుమూరు: మండలం యలమంచిలి గ్రామ సచివాలయం పరిధి, యలమంచిలి గ్రామంలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ మాజీ ఉప ముఖ్యమంత్రి జిల్లా పార్టీ అధ్యక్షులు నరసన్నపేట సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణ దాస్, మరియు సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియలు ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అన్న విషయాన్ని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాల బుక్లెట్లను లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో జలుమూరు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గ్రామ ప్రజలు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.